# డిన్నర్ వాల్యూ-?

ప్రసాదశర్మ

ఆనందరావు డిన్నర్ ఇవ్వదలిచేడు. తన ఇంట్లోనే డిన్నర్ ఇవ్వాలనుకొంటున్నాడు. దానికి చాలామంది పెద్దలను పిలవాలనీ తలచాడు.

ఇంకేం! కార్యరూపం కోసం ఒక సిటింగ్ ఏర్పాటు చేశాడు. ఆ సిటింగ్ మాత్రం తన ఇంట్లో కాదు. ఈగల్ బార్‌లో.

ఆ ఏర్పాటూ జరిగింది. మొత్తం ఆర్గురు. అందరూ ఒకే టేబిలు చుట్టూ కూర్చున్నారు. అందరూ రిలాక్సుగా కూర్చున్నారు. చుట్టూ చూశారు. జనంతో నిండి ఉందా బారు. ఆనందరావు ఎదురుగ్గా ఉన్న ఆడ బొమ్మ మధ్యలో చూస్తూ "ఏం తీసుకొందాం!" అన్నాడు.

"ముందు డిన్నర్ గురించి ఆలోచన- తర్వాత తీసుకొందాం!" అన్నాడు దీపక్.

"ముందు లైట్‌గా బీరు తీసుకొని, ఆ తర్వాత డిస్కషన్" అన్నాడు శాంతిబాబు.

"నాకేం వద్దు. గోల్డు కాయిన్ యాపిల్ జ్యూస్ చాలు" అన్నాడు సౌజన్య.

శక్తి, జాకీలు మూలగా కూర్చున్న ఒక జంటను చూస్తున్నారు. ఆ జంటలోని పిల్ల పిక్కల్ని చూస్తున్నారు. ఆ ఎర్రని కాంతిలో చివరగా దూరంగా ఉన్న ఆ పిక్కల అందాలు చాలా మందిని లాక్కుంటున్నాయి తన అందాల్ని చూడమని.

ఆనందరావు నవ్వి... "ఓ.కే. ఓ.కే. ముందు అందరికీ బీరు తెప్పించండి... సౌజన్యకు యాపిల్ జ్యూస్ తెప్పించండి... తర్వాత చూద్దాం మిగతావి..." అని ఇందాక చూస్తున్న ఆడ బొమ్మ తాలూకు పాదాలు చూస్తున్నాడు. స్టీవార్డుని పిలిచి ఆర్డరిచ్చారు. అతి గొప్ప సైనికునిలా వినయితీగా ఆర్డరు తీసుకొని లోపలకు వెళ్ళాడు స్టీవార్డు.

"బీరు వచ్చే లోపల... ఊరికే ఎందుకు కూర్చోవడం. డిన్నర్ గురించి మాట్లాడుకొందాం. ఇంతకీ ఆనంద్... నీ ఐడియా ఏమిటీ? ఎలా ఇవ్వాలనీ? ఎంతమందికి ఇవ్వాలని ... ఏ లెవల్‌లో ఉండాలీ..." అడిగాడు దీపక్.

"ఎంత లెవలూ ఏమిటీ అని లేదు. టాప్ డిన్నర్ ఇంత వరకూ ఎవ్వడూ, ఎక్కడా ఇవ్వనటువంటిది ఇవ్వాలి. మొత్తం ఎంతయినా పర్వాలేదు. వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్, డ్రింక్స్, డాన్స్... చివరకు వైవ్ షో-వైట్సాఫ్! అంతే..." అన్నాడు ఆనంద్.

మిగతా ఐదుగురూ ఎవరి ఆలోచనలు వారు మాని కాస్సేపు ఆనందరావు మాటలు విన్నారు.

"ఎంత మంది వస్తారు?" అడిగాడు సౌజన్య.

"రెండు వందల మంది విత్ ఫ్యామిలీస్!" ఆనందరావు జవాబు.

"ఇంతకీ ఈ డిన్నర్ దేనికట..." అడిగాడు శక్తి.

"ఎందుకూ లేదు ఊరకే-జస్ట్ ఫన్. రెండు వందల మంది ఆడవాళ్ళు, రెండు వందల మంది మొగవాళ్ళ మధ్య 'హీరోషిప్! దాట్సాల్...'' ఆనందరావు అప్పుడే వచ్చిన బీరు మగ్గున ందుకొని "ఛీర్స్" అంటూ అన్నాడు.

"నీ వెప్పుడూ హీరోవే! ఇలా ఈ డిన్నరిస్తేనే హీరోషిప్ పెరిగిపోదు. ఏదో ఐడియా ఉంది మొత్తానికి" అన్నాడు జావే.

"నో. నో... ఐడియా ఏం లేదు. మొన్న ఢిల్లీలో ఒక చోట ఇట్లాంటి డిన్నరే జరిగింది. చాలా తమాషాగా ఉన్నది. ఆ లెవల్లో మనం ఎందుకు ఇవ్వగూడదనిపించింది. ఇస్తున్నాను."

"ఢిల్లీలో డిన్నర్ స్పెషాలిటీ ఏమిటీ..." అడిగాడు శాంతి-బీరు మగ్గు మొత్తం లాగించి, మర్లా పోసుకొంటూ.

"అదంతా మన డిన్నర్‌లో చూద్దురు కాని. ముందు ప్రోగ్రాం తయారుచెయ్యండి- ఎలా ఉండాలో. తర్వాత ఐటమ్స్, ఆ తర్వాత డాన్సు... ఆ తర్వాత చాలా కొద్ది మందికి వైవ్ షో" అన్నాడు ఆనంద్ చల్ల చల్లని బీరు త్రాగుతూ.

"వైవ్ షో!" ఆశ్చర్యంతో నోరు తెరిచాడు సౌజన్య యాపిల్ జ్యూస్ త్రాగడం ఆపేసి!

"యస్" అన్నాడు ఆనందరావు...

"ఎవరెవరితో..." తిర్గి సౌజన్య.

"నీవూ... నీ పనిమనిషీ..." అన్నాడు ఆనందరావు విసుగ్గా.

సౌజన్య నోరు మూసుకొని, యాపిల్ జూస్ స్ట్రాతో త్రాగటం మొదలెట్టాడు కొద్ది కొద్దిగా.

ఆనందరావు నోరు విప్పాడంటే అన్నీ బూతులు వస్తాయని మిగతా నేస్తాలందరికీ తెలుసు. ఎంత మాటైనా అనేస్తాడు. అందుకు మిగతా వారందరికీ భయం. అందుకని అందరూ ఎటన్‌షన్‌లోకి వచ్చారు. ఆరుతలలూ ఒక చోట చేరాయి.

ఎవరికి తోచింది వారు చెప్పారు. అంతా శ్రద్ధగా విన్నాడు ఆనందరావు. అతనికి ఈ సిటింగ్ వ్యర్థమని పించింది. ఆ అయిదుగురిలో ఎవ్వడూ తన స్టాండర్డుకు తగ్గవారు లేరు. ఈలోపల విస్కీ తెప్పించారు. నల్గురు త్రాగుతున్నారు. సౌజన్య జీడి పప్పులు తింటున్నాడు. ఆనంద రావు ఆలోచిస్తున్నాడు- ఎలాటి డిన్నరివ్వాలా? ఎవ్వరూ ఇవ్వనటు వంటిది... ఎలా...ఎలా... దీనివలన ఎంత ఉప యోగ ముందో ఆనందరావుకు తెలుసు. అతను బిజినెస్ మాగ్నట్టే కాదు. ప్రాక్టికల్ మనిషి కూడా!

స్టీవర్డు వచ్చాడు. ఫుడ్ అడిగాడు. ఐదుగురూ రకరకాలు చెప్పారు. ఇంకా ఏవేవో చెప్తున్నారు. ఆనందరావుకు తళుక్కున ఆలోచనొచ్చింది. వో.కె. అని తల పంకించాడు. అంతే! అదే గొప్ప డిన్నర్... అనుకున్నాడు. హేపీగా పెగ్‌లోని విస్కీ మొత్తం లాగించేశాడు. తన ఫుడ్ ఆర్డరూ చెప్పాడు.

"డియర్ ఫ్రెండ్స్! ఈ రోజు సిటింగ్‌లో ఏమీ తేలలేదు. అయినా పర్వాలేదు. నాకు గొప్ప ఐడియా వచ్చింది. అది ఓ.కె చేస్తాను. మీరయిదుగురూ మీకు కేటాయించిన పన్లు చూస్తే చాలు. విత్ ఇన్ ఫిఫ్టీన్ డేస్‌లో డిన్నర్ అరేంజ్‌మెంట్ అంతా అయిపోవాలి. ఇది ఎక్కడా లీక్ కాకూడదు. మన కార్డు ఈరోజు ఇస్తే- సాయంత్రం డిన్నర్. అంత సర్‌ప్రయిజింగ్‌గా ఉండాలి. శాంతీ! నువ్వు లిస్ట్ తయారు చేయి- రెండు వందల మందిని. కావాలంటే నీకు అసిస్టెన్స్‌గా నా సెక్రటరీ మిస్ వారిజను తీసుకో. లిస్ట్ అంతా అయిన తర్వాత నాకు చూపించు. ఫైనల్ చేస్తాను. సౌజన్యా!. నీవు మన ఇంటిని మొత్తం వాషింగ్ క్లీనింగ్-ఇంకా ఏమైనా ఉంటే అవి చేయాలి". 'వైవ్ షో' ప్లేస్ నేను చూపిస్తాను. మా ఆవిడా, పిల్లలూ యు.కె. నుండి ఇంకా ఇరవై రోజులు పట్టుంది రావటానికి. ఈ లోపల ఈ డిన్నర్ అయిపోవాలి" అన్నాడు ఆనందరావు.

సౌజన్య తలూపాడు అలాగేనని.

"దీపూ! నువ్వు చేయాల్సింది-మనం కార్డులిచ్చిన రెండు వందల మందినీ ఆహ్వానించటం. వారికి తగిన హోదా చూపి మర్యాద చేయుటం. శక్తీ! నీ సెక్షన్ అంతా నాన్ వెజిటేరియన్, జాకీ నీ సెక్షనంతా వెజిటేరియన్. బిఫోర్ దిస్... మన మిస్ కవాడియా చేత పాటలు పాడించండి.

"ఓ.కె. మీరంతా ఎగ్రీయేనా?"

"ఓ.కె. బాస్! మేం రెడీ..."

"రైట్! అయితే ఇంకో పని చేయాలి. శాంతి నీవు లిస్ట్ తయారుకాగానే నాతో ఉండాలి. ఎటువంటి డ్రింక్స్ చేయాలి. ఎలా అరేంజ్‌మెంట్ చేయాలి...ఎక్కడఏయే డాన్సులుండాలి-ఇవన్నీ మనిద్దరం డిస్కస్ చేద్దాం!"

"ఓ.కే. ఆనంద్" అన్నాడు శాంతి.

ఇంతలో ఫుడ్ వచ్చింది. అందరూ తినసాగారు. ఎవరికి వారు తాము తమ పనుల్లో ఎలా కృతకృత్యులు కావాలో ఆలోచించుకొంటున్నారు. లేదంటే ఆనందరావు తిట్లు తట్టుకోలేరు. అంత సూటిగా, అంత లోతుగా ఉంటాయి అతని మాటలు, చేష్టలు కూడా!

ఆనంద్ ఫుడ్ తింటూ ఏవేవో చెప్పసాగాడు. అందరూ వింటున్నారు.

ఫుడ్ అయ్యింది. బిల్లయ్యింది.

ఆ సిటింగ్‌కు అయిన బిల్లు కేవలం మూడు వేల రెండు వందలు కాక టిప్ యాభై రూపాయిలు.

***

'ఆనంద నిలయం' చాలా అందంగా వుంది. మొట్ట మొదటి సారిగా శోభనపు గదిలోకి వెళ్ళే పెళ్ళికూతురిలా ఉంది. రకరకాలైన బల్బులతో అలంకరణ! చాలా ఆధునిక మైన బంగళా! చాలా విశాలమైన బంగళా!

ఆ రోజు ప్రొద్దున రెండు వందలమంది జంటలు ఆ కార్డును అందుకొన్నారు. అందరూ ఆ 'ఖరీదైన' కార్డును చూశారు. కార్డు వెలను అంచనా వేశారు. దాని వెల షుమారు యాభై రూపాయి లుంటుంది.

అందరి హృదయాలూ ఉప్పొంగాయి. ఆనందరావంటే అందరికీ అభిమానమే. కారణం అతను అందరికీ అందు బాటులో ఉంటాడు. అందరికీ వారికి కావలసింది ఇస్తాడు. అందరి నుండి తనకు కావల్సింది రాబట్టుకొంటాడు.

అందరూ తప్పక డిన్నర్‌కు హాజరు కావాలని ఆ క్షణం లోనే అనుకొన్నారు.

ఎంత గొప్ప స్పందన. ఒకే ఒక కార్డులోని విషయం రెండు వందల జంటల హృదయాలను ఏక కాలంలో దోచేసింది. దటీజ్ ఆర్ట్! దటీజ్ ఆనంద్! బ్రేవో!




రెండు వందల కారులు పార్కు చేయడానికి తన బంగళాకి దగ్గరే కల పెద్ద స్థలమును వాడుకొన్నాడు. అక్కడ ఒక కౌంటర్‌ని ఏర్పాటు చేశాడు. దానికో వైర్‌లెస్ టి.వి. ఫోన్ వుంచాడు. డిన్నర్ కాగానే ఏ జంటయితే వెళ్ళిపోతుందో వారి కారునంబరు అక్కడ కౌంటర్‌కు వయిర్‌లెస్ ఫోన్ ద్వారా చెప్తారు. ఆ కారు పంపబడుతుంది. ఆ జంట తమ కారులో వెళ్ళిపోవచ్చు. డ్రైవర్ రాని వారికి ప్రత్యేకంగా ఒక మనిషి వచ్చి కారు తీసుకువస్తాడు. కానీ ఆ పార్టీకి తప్పక డ్రైవర్‌తోనే వస్తారు. కారణం వెళ్ళేటప్పుడు ఎవరు ఎట్లా ఏ స్థితిలో వుంటారో తెలియదు కదా!

రెండు వందల జంటల్లో గవర్నమెంటు ఉన్నతాధికారులు, వివిధ శాఖల, వారూ అనేక వాణిజ్య బ్యాంకుల అధికారులు, ఫైనాన్స్ కంపెనీల అధికారులు, సిటీలో టాప్ ఫిఫ్టీస్ అనగా నగరంలో అత్యధిక సంపదగల మొదటి యాభై మంది స్వచ్ఛంద క్లబ్బుల ప్రెసిడెంట్లు ఇతర పెద్ద పదవులు కలవారు, పత్రికాధిపతులు, విలేఖరులు, వోహ్! ఎంత ఆనందమున్నది అక్కడ! అందరూ చేరారు.

ముందుగా అందర్నీ అద్భుతమైన చిరునవ్వుతో ఆహ్వానించాడు ఆనంద్. అతనికి అన్ని రకాలుగా, అన్ని విధాలుగా తమ తోడ్పాటును ప్రతి సమయంలోను అందిస్తున్నారు అతని మిత్రులు దీపు, శాంతి, సౌజన్య, శక్తి, జాకీలు. అందరికీ మినీ స్ప్రేలు ఇచ్చాడు . జంటల మీద స్ప్రే చేసేందుకు. ఫ్రెంచ్ సువాసన. మధురమైన మత్తుగల వాతావరణం! అంతటా! ఫ్రెంచ్ పరిమళం!

అందరూ సుఖాసీనులయ్యారు. మిస్ కపాడియా పాడు తున్నది కమ్మగా. అందరికీ లైట్‌గా నిమ్మనీరు అద్భుతంగా తయారై మగ్గులలో వచ్చింది. అందరూ త్రాగారు. చాలా బావుంది. మర్లా త్రాగాలనిపించింది. బావుండదు కదా! ఖరీదైన మనుష్యులు అడగ్గూడదు. వీలైతే సగం వదిలేయాలి. మిస్ కపాడియా ఆపింది.

నిమ్మకి నీరెత్తినట్టు కూర్చున్నారు అందరూ! ఆనందరావు మైక్‌ను చేత్తో పట్టుకొని వెస్ట్రన్ మ్యూజిక్ మంద్రస్థాయిలో వెలువడుతుండగా ఇలా అన్నాడు.

"డియర్ ఫ్రెండ్స్! ఈ శుభ సమయంలో నేను మిమ్మల్ని అందర్నీ ఇలా కలుసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నిజానికి ఈ డిన్నర్ మనందరినీ చాలా దగ్గరకు చేరుస్తుంది. అసలు ఈ ప్రోగ్రాం తయారుకావడానికి చిన్న కారణం లేకపోలేదు. అదేమంటే మీకూ, నాకూ, దేశానికి కూడా పనికివచ్చే పనే. మొన్న ఢిల్లీలో మినిస్టర్ గార్ని కలవవలసి వచ్చింది. ఆ సందర్భంలో వారు మన దేశంలో పరిశ్రమల లేమిని గుర్తించి చాలా సేపు చర్చించారు. ముందుకు వచ్చే వారుంటే ప్రభుత్వం ఎంత సహాయం చేయమన్నా చేస్తుందనీ సెలవిచ్చారు. ఈ విషయం ఇక్కడకు వచ్చిన మన గవర్నమెంటు అధికారుల కందరికీ తెలిసే వుంటుంది" అని అటువైపు చూశాడు. అధికారులందరూ తలలు వూపారు. నిజమేనంటూ కొంతమంది చేతులెత్తారు. కొంతమంది చేతులు ఊపారు. మరి వాటి అర్థమేటిటో గవర్నమెంటు వారికే తెలియాలి. ఏ రూల్సు, రెగ్యులేషన్సు ప్రకారం తలలు వూపారో, చేతులెత్తారో, చేతులు వూపారో.

"సరే, అసలు విషయానికొద్దాం. నేను వారికి కొన్ని ప్రపోజల్స్ పెట్టాను. వాటిని వారు అంగీకరించారు. మన రాష్ట్రం కూడా నా ప్రపోజల్సును వొ.కే. చేస్తుందని చెప్పారు. అందువలన అని డ్రింక్స్‌తో మాట్లాడుకొందాం. దానికి ముందు మీరంతా నా భాగస్వాములు కావాలి. ఎలాగంటే మీ రెండు వందల మందీ - వీలుంటే జంటలతో వచ్చారు కనుక - నాల్గు వందల మంది అయినా పర్వాలేదు. వైఫ్ పార్టనర్స్‌గా నన్నమాట! అంటే నేను చేసే ప్రతి ప్రాజెక్టు లోను మీకు వాటానన్నమాట. ఇవన్నీ మీకు డిటైల్‌గా కావాలంటే నా ఆడిటర్స్, చెప్తారు తర్వాత. దానికి మీరు చేయవలసింది ఒకటే. తలా పది వేలు మీ వాటా ధనంగా ఇవ్వడం, తమ పేరున ఇవ్వలేని వారు బినామీ పేరు మీద ఇవ్వవచ్చు. ఒక్కరు ఎన్ని వాటాలైనా తీసుకోవచ్చు. ప్రతి వాటాకు ఆ వంతు షేరు లాభం ఇచ్చే ఏర్పాటు వుంటుంది. ఉదాహరణకు ఒకరు ఒక పదివేలు ఇచ్చారనుకోండి. మీ పిల్ల పేరనో, పిల్లాడి పేరనో బ్యాంకులో వేశారనుకోండి. అది షుమారు ఏడు సంవత్సరాలకు డబుల్ కావచ్చును. కానీ మేము మూడు సంవత్సరాలకే డబుల్ ఇస్తాము. అంతేకాక దానికి అనేక రాయితీలిస్తాము. అని ఎలాగంటే మీకు అర్జంటుగా ఐదు వేలు కావాలనుకోండి. వెంటనే ఫోన్ చెయ్యండి. ఒక్క గంటలో మీ ఐదు వేలు మీ ఇంటికి వస్తాయి. ఆ డబ్బు తిరిగి మీరు వడ్డీతో మాకు చెల్లించాలి. అలా చెల్లించక పోయినాపర్వాలేదు. ఆ విషయం మాకు తెలియజేస్తే మీ ఐదు వేల వాటా ఇంకొకరికి ఇచ్చేస్తాం! వారి దగ్గర మీ వడ్డీ వసూలు చేస్తాం."

ఇలాగా ఆనంద్ చెప్పకు పోతూంటే అంతా మంత్రముగ్ధులై వింటున్నారు. అందరి హృదయాల్లో డబ్బు గుట్ట గుట్టలుగా మీద వచ్చి పడుతున్నట్టుగా ఉన్నది. అందరూ అప్పుడే ఎలా ఎలా వాటాలు తీసుకోవాలో ఆలోచిస్తున్నారు. ఎప్పుడెప్పుడు మూడు సంవత్సరాలు అవుతాయా? ఎప్పుడు రెట్టింపు డబ్బు పొందుదామా అని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం వారు ఇంకా మిగతా శాఖలవారు తమ పేరన తీసుకోకూడని వారు బినామీ పేర్లను గూడా రెడీ చేసుకుంటున్నారు. ఎక్కడెక్కడి డబ్బు తీసుకువచ్చి ఆనంద్‌కి ఇవ్వాలా అనీ ఆలోచిస్తున్నారు.

ఇంతలో డ్రింక్స్ వస్తున్నాయి. అనేక రకాల డ్రింకులు హాట్, సాఫ్ట్, ఆడవారి డ్రింకులు, కూల్ డ్రింకులు,రసాలూ, ఎవరు ఏది ఎంచుకుంటే అదే కంటిన్యూ చేయబడ్తుంది వద్దనే వరకు. మధ్యమధ్యలో అందమైన, ఖరీదైన చిరుతిండ్లు.

అక్కడ ఎవర్నీ ఎవరూ బలవంతం చేయరు. ఎవరికి కావలసింది వారుతీసుకోవచ్చు. ఎవరి నియమాలు మార్చుకో నక్కరలేదు. హాయిగా తమ ఇచ్ఛను తీర్చుకోవచ్చు.

అందరు డ్రింక్స్ తీసుకుంటున్నారు. ఆనందరావు మాటలు వింటున్నారు. ఆనందరావు స్నేహితులు ఆశ్చర్య పోయారు. అమ్మదొంగా! ఆనంద్! ఎంత ఐడియా వేశావురా! అని ఆనంద్ తమ కప్పజెప్పిన సెక్షన్స్ చూసుకుంటూ.


ఆనంద్ తన మనస్సులోని మాటా, తాను చేయబోయే ప్రాజెక్టులూ, వాని వలన వచ్చే లాభాలూ రాయితీలు, అవి ఎలా వస్తాయి, దానికి ఎవరెవరి సహాయ సహకారముండాలి, ఇలా వాటాల ధనం ఎందుకు తీసుకోవాలి, దాని వలన వచ్చే ప్రయోజనాలు ఇలా ఇలా ఎన్నెన్నో చెప్పాడు.

అందరూ తృప్తిగా త్రాగుతున్నారు.

తృప్తిగా విన్నారు. వింటున్నారు.

మొగవారు ఆనందంగా తమ భార్యల వంక చూశారు. వారూ ప్రేమగా తమ భర్తల వంక చూశారు. ఎందుకో తెలియదు. బహుశా భవిష్యత్‌లో వచ్చే డబుల్ డబ్బు కొరకేమో! లేక ఆనంద్‌లాంటి వ్యక్తిని చూశామనో!

'డ్రింక్స్ చివరి స్థితికి వచ్చాయి. అప్పుడు ఆనంద్ ఆడిటర్ శర్మను పిల్చాడు. ఇక శర్మ చెప్పడం సాగించాడు. శర్మ చెప్పింది వింటున్నారు. అతను అప్పటికప్పుడు చెప్పే



వాగ్దానాలపై ప్రత్యేకబహుమతులుంటాయని ప్రకటించాడు.

మొదటి పది మందికీ టి.వి.లు రెండవ పదిమందికి కుక్కర్లు, మూడవ పదిమందికీ వాచీలు, నాల్గవ పది మందికీ. ఇలా ఇరవై.పది మందికీ కూడా బహుమతులు.

అంతే! గందరగోళం -

వేవంటే వేమ... వేమ... అవి, పెద్ద కోలాహలం... గోల... గోల...

అనంద్ మైక్ తీసుకుని నవ్వి అన్నాడు: "ఇప్పుడు కాదు వెంబర్లు తీసుకునేది. డిన్నర్ అయిన తర్వాత డాన్సులో"

"డిన్నర్ తర్వాత డాన్సా?" అడిగారెవరో.

"అవును అప్పుడే హెపీగా వుండి హాయిగా తడబడుతూ డాన్సు చెయ్యవచ్చు.

"ఓ.కె. మరి డిన్నర్ చేద్దామా!"

"రైట్ డిన్నర్‌కు కొన్ని ఏర్పాట్లు చేశాము. ఎవ్వరు ఏ రకం డిన్నర్ కావాలంటే ఆ రకం చేయవచ్చు. ప్యూర్ వెజిటేరియన్ అటు, నాన్ వెజిటేరియన్‌లో చైనీస్ ఒక వైపు, ఇండియన్ ఒక వైపు, అమెరికన్ ఒక వైపు, ఆఫ్రికన్ వొక వైపు" అని ఆనంద్ అంటుండగానే చాలా మంది ఆఫ్రికన్ సెక్షన్ వైపు పోవడం జరిగింది. ఆనంద్ నవ్వి "ఆఫ్రికా అనగానే చాలా మంది ఎందుకు అటుపోతున్నారో అర్థమైంది. కానీ నేను చెప్పింది వినలేదు మీరు. ఆఫ్రికా జిరాఫీ మాంసం గూడా ప్రత్యేకంగా వొకవైపు ఉంచామనిచెప్తున్నామే అని అన్నాడు. అందరూ నవ్వుకొన్నారు.

అందరూ తలో దిక్కుకు పోయారు తింటానికి. ఆడ మొగా, ఆడవారే, మొగవారే, ఇలా జట్లు జట్లుగా తింటం సాగించారు. చాలా సందడి. మంచివాసన, కమ్మనివంటకాలు. మదినిండా డబ్బు ఆలోచన. ప్రాజెక్టులూ! డబ్బు! డబ్బు!

ఇది ఇలా వుండగా

** ** **

గేటు దగ్గర ఘూర్కా చుట్టూ పదిమంది వున్నారు. పదిమంది దగ్గరా డబ్బుల కట్టలున్నాయి. వారు ఘూర్కాతో బేరం చేస్తున్నారు. వారు ఈ డిన్నర్‌లో మిగిలినవి పాటపాడి తీసుకుపోతారు. అవి అక్కడ గొప్ప సరుకుగా తమ తమ హోటల్సులో అమ్ముతారు ప్రత్యేక స్పెషల్సుగా!

ఘూర్కా చెప్తున్నాడు. వెజిటేరియన్ ఇన్ని రకాలు, నాన్ వెజిటేరియన్ ఇన్ని రకాలు- ఫుడ్స్ ఇన్ని, ఫ్రూట్స్ ఇన్ని, ఇలా... ఇలా... లిస్టులు...

అందరూ తమ తమ రేట్లు చెప్పారు.

ఘూర్కా తనకు నచ్చిన కొటేషన్స్ వొ.కే. చేశాడు. ఫలానా టైముకు రమ్మనమన్నాడు. ఆ టైమ్ ఏదంటే డిన్నర్ అయిన తర్వాత డాన్సుకు పోయే టైము.

* * *

డిన్నర్ అయింది. అందరి పొట్టలూ సుఖంగా వున్నాయి. అమృతం త్రాగిన తర్వాత, ఆనందం ఫుడ్‌గా పుచ్చుకున్నట్టుగా వున్నారు. ఎవరి జంటలు వారుగా వచ్చి- పెద్ద హాల్లోకి వచ్చారు. అందరూ పాన్‌లు వేసుకున్నారు. సిగరెట్లు త్రాగుతున్నారు. మెల్లగా డాన్సులు చేస్తున్నారు. అన్ని రకాల వయస్సుల వారూ డాన్సులు చేస్తున్నారు కుషీ కుషీగా.

అప్పుడు మరలా శర్మ ప్రత్యక్షం మైకులో: "వొ.కే. ఫ్రెండ్స్! మీరంతా హాయిగా వున్నారనుకుంటాను. ఇప్పుడు బహుమతుల లిస్టులు ఇవ్వాలి. అదెలాగంటే- మొదటి పది మందినీ సెలక్టు చేయడం. ఇక్కడ రెండువందల కాయిన్స్ పదిరకాల కలర్స్‌లో వున్నాయి. అన్నీ కలబోసి పెట్టాము. ఒక్కొక్కరు వచ్చి ఒక్కో కాయిన్ తీయాలి. ఆ కాయిన్ కలర్ ఏ లిస్టులో వుంటే ఆ బహుమతీ..." అన్నాడు. ఇది అందరికీ నచ్చింది. వొ.కె. అన్నారు అందరూ!



ఇటీవల విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో హిప్నోటిజమ్ ప్రదర్శించిన టి.ఎస్.రావ్, ప్రదర్శనలో భాగంగా హిప్నటైజ్ అయిన వ్యక్తికి ఎనస్తేషియా ఇచ్చి పరీక్షిస్తున్న డాక్టర్ పెన్నమనేని

కానీ ఆడవాళ్ళలో గొప్ప సంచలనం బయలుదేరింది. మరి రెండువందల కాయిన్సే వుంటే మేమేం కావాలి! అని.

అదే అదనుగా శర్మ ''మరో రెండువందల కాయిన్స్ రెడీగా వుంచాం పది కలర్స్‌లో. అవి మీకూ!'' అన్నాడు. రెండువందల ఆడవాళ్ళు వొ.కె.... వొ.కె. అన్నారు. తమ మొగుళ్ళే ఇవ్వక్కరలేదు బోడి పదివేలు. తాము తమ పిల్లల పేరు ఇవ్వవచ్చు, లేదా బినామీల పేర్లు ఇవ్వవచ్చు ననకుంటూ.

మొగవారికి టోకెన్స్ కల డబ్బా అందరి దగ్గరకూ తీసుకుపోతున్నాడు. అతని వెనుక కాగితం కలం పుచ్చుకుని శర్మ పోతున్నాడు. ఎవరు ఏ కాయిన్ తీశారో- అక్కడ శర్మ చేత నోట్ చేయబడుతుంది. కాయిన్ మీద వున్న నెంబరు, ఏ కలరు గల బహుమతి దగ్గర.

* * *

ఘూర్కా వంటశాలకు పదిమందినీ తీసుకువచ్చాడు వెనక గుమ్మం ద్వారా!

అందరూ మిగిలిన వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ ఫుడ్స్ చూసుకున్నారు.

కొటేషన్స్ వొ.కే. చేసినవారు తాము తెచ్చిన పాత్రల్లో తాము కొనుక్కున్న సరకు వేసుకుని వెళ్ళిపోయారు.

మిగిలిన వారు వారిని ఫాలో అయ్యారు. వారి దగ్గర ఏమైనా మిగిలితే కొనుక్కోవచ్చని.

ఘూర్కా జేబు చూసుకున్నాడు. నిండా నిండివున్నది. ఆనందరావుకు నమస్కరించాడు మనస్సులో 'బహుమంచి సాబ్' అని.

ఘూర్కాకు మరో ఆలోచనొచ్చింది. వెంటనే భోజనాలు చేసిన చోటుకు వచ్చాడు. అతనికి వెంటనే తట్టింది ఆ అద్భుతమైన ఆలోచన. అవి క్లీన్ చేసేవారికి చెప్పాడు. వాళ్ళూ సరేనన్నారు. బయటకు పరిగెత్తుకువచ్చారు. అప్పటికే క్లీన్ చేసినవారు కొన్ని విస్తర్లను బయటపడేశారు.

వాటి చుట్టూ కుక్కలూ పందులూ గుమిగూడాయి. అక్కడ ఆ డిన్నర్ జరుగుతుందని ఎలా పసిగట్టారో తిండికి కరువాచిన నిర్భాగ్యులు ఆరుజంటలూ- పదిమంది పిల్లలూ, ముగ్గురు పసికందులూ కుక్కలు, పందులూ కెలుకుతున్న కాగితం రోల్స్‌లో విసిరివేసి మిగిలిన కలగాపులగం అన్నంకై పరిగెత్తుకు వచ్చారు.

వారు కుక్కల్ని తరిమారు. పందుల్ని తరిమారు. అందరూ కూర్చున్నారు. ఎవరికి కావలసింది వారు తినడం సాగించారు. పసికందుల్ని రోడ్ ప్రక్కన నేలపై పడుకోబెట్టారు. కుక్కలు దూరంగా నిల్చుని చూస్తున్నాయి.




మనుష్యులు తాము చేసినట్లు ఎందుకు చేస్తున్నారని. పందులు ఆ బురదలో కంపు కొడుతున్న ఆ తొట్టె దగ్గర- అంతా కలిసిపోయి నానా భీభత్సంగా వున్న ఆ ఆహారానికై వీళ్ళు ఎందుకు పందుల్లా తీసుకుని తింటున్నారని... అసహ్యంగా చూస్తున్నాయి. వాళ్ళు పూర్తిగా తిన్నారు. కడుపు నిండా తిన్నారు. ఐదు జంటలు పసికందుల్ని తీసుకుని వెళ్ళిపోయాయి తృప్తిగా తమ గుడిసెల వైపు. పిల్లలు తిన్నంత తిని- హాయిగా ఆ ప్రక్కనే వరండాపై పడుకుని నిద్రపోయారు. ఒకే ఒక జంట వున్నది మనిషి ఈ వర్గంలో వున్న ఆశ పోతే!

ఆ జంట! ఆ మిగిలిన ఆహారాన్ని- ఏ పదార్థాన్ని ఆ పదార్థంగా విడగొట్టసాగారు.

అలా విడగొట్టబడిన ఆహారం- ఒక్కో కాగితంలో కట్టారు. ఇంకా పేపర్ రోల్స్ పడతాయేమోనని గోడవైపు చూశారు. లేదు. అంతమంది జనం వస్తే వచ్చిన విస్తర్లు యాభై! అని.ఆలోచించాడు ఏమై వుంటుందా అని. అతనికి ఆలోచన తట్టింది ఇది ఘూర్కా పని అని. అంతే... వడివడిగా తన గూడెంవైపు నడిచాడు తను కట్టిన పొట్లాల తోను, తన వెంట నడిచే ఆడదానితోనూ!

గూడెం చేరాడు. ''పావులాకు పసందైన అన్నం'' అని అరవసాగాడు. ఆ మాటకు బుసలు కొట్టిన పాముల్లా గూడెంలోని అందరూ అతని చుట్టూ చేరారు. తాము దాచుకున్న పావులా ఇచ్చి అతనిచ్చినంత అన్నం తీసుకుని ఆనందంగా తినసాగారు.

అతను తెచ్చిన పొట్లాలు అయిపోయాయి. దీనివెనుక రహస్యానికై మరో ఇద్దరు బయలుదేరారు. అన్నం అందని వారు ఆశగా వారివైపు చూశారు.

* * *

మొగవారికి టోకెన్స్ ఇవ్వడం అయింది. అందరి నెంబర్లూ, కలర్స్ నోట్ చేసుకోవడం అయింది. దీపక్‌నూ, శాంతిని, శర్మను పిలిచి ఇరవై సెక్స్‌ను ఎనౌన్స్ చేయమన్నాడు. దీపక్, శాంతి- లిస్టు ప్రిపేర్ చేస్తున్నారు.

సౌజన్యా, శక్తీ ఆడవారికి కాయిన్స్ ఇవ్వడం సాగించారు. నవ్వులు- నవ్వులు-

అందరూ కాయిన్స్ తీసుకున్నారు. జాకీ అందరి దగ్గరకీ అంటే ప్రతి ఒక్కరి దగ్గరకూ పోయి కాయిన్ నెంబరూ, కలర్ నోటు చేసుకువచ్చాడు.

సౌజన్యా, శక్తీ- ఇరవై సెక్స్ ఆడవారికి ఎనౌన్స్ చేయడానికి లిస్టులు తయారుచేస్తున్నారు.

అప్పుడు చెప్పాడు ఆనంద్!

''మనం చక్కగా ఆనందించాం ఈ రోజు. ఇంకో పది నిమిషాల్లో 'ట్వెంటీ సెక్స్' ఇటు జంట్స్, అటు లేడీస్‌లో కూడా ఎనౌన్స్ చేయబడతాయి. బహుమతులు మీరు క్యాష్ ఇచ్చిన వెంటనే ఇవ్వబడతాయి. మీ కందరికీ నా ప్రత్యేక సదుపాయాలన్నీ అందచేస్తాను. తర్వాత చివరగా చిన్న ఎట్రాక్షన్. అది లేడీస్‌కు అభ్యంతరమైతే వెళ్ళిపోవచ్చును. లేదంటే నిరభ్యంతరంగా వుండవచ్చును. అదేమంటే 'లైవ్ షో'! మనలో చాలామంది సర్దాగా బ్లూ ఫిలింస్ వేసుకుని చూసుకుంటూనే వుంటాం. కానీ ఆ బ్లూ ఫిలింస్‌లో నటించేవాళ్ళు నిజంగా చాలా బాధపడ్తారా? అంటే లేదు అని అంటున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఆ దంపతులు. వారు 'సెక్సు ఒక కళ' అంటున్నారు. వారు తమ లైవ్ షోలో ఎన్నెన్నో వింతలు చూపుతారు. మీకు అభ్యంతరం లేకపోతే అదీ చూసి, నన్ను ధన్యుడ్ని చేస్తే చాలా ఆనందిస్తాను. ఈ

రోజు నుండి మనమంతా ఒక కుటుంబం. మీరు అనగా రెండువందల మంది బ్రదర్స్, రెండువందల మంది సిస్టర్స్ నాకు. నా ప్రాజెక్ట్‌లకు అండగా నిలిచారు. చాలా చాలా థాంక్స్. మీరు ఇప్పుడు లైవ్ షో చూస్తారు. ఇష్టంలేని వారు బయటకు వస్తే వారి కారు రెడీగా వుంటుంది. ఇంటిదగ్గర జాగ్రత్తగా దింపే ఏర్పాటు చేయ బడింది'' అని అన్నాడు. అంతే ఎనిమిది వందల చేతులు నాల్గు వందల చప్పట్లు పలుసార్లుగా కొట్టారు. వాటినే అంటారు కరతాళ ధ్వనులు అని. లిస్టులు ఎనౌన్స్ చేయ డానికి శర్మ మైక్ దగ్గరకు వచ్చాడు.

''ఆడవారు ఫస్టు కనుక వారి 'ట్వెంటీ టెన్స్' ముందుగా చదువుతాను. అవి ఫస్ట్ రెడ్ కలర్ టోకెన్స్, పది వారు ఫస్ట్ టెన్స్. వారి టోకెన్ నెంబర్లు ఇవి...'' అని పది నెంబర్లు చదివాడు. రెడ్ టోకెన్ కలవారు- ఆ నెంబరు గలటోకెన్ తమ దగ్గర చూసుకుని లేచి నిలబడ్డారు. మిగతా వారందరూ వారికి చప్పట్లు, అభినందనలు చెప్పారు.

అలాగే సెకెండ్ టెన్స్ నుండి ట్వెంటీ టెన్స్ వరకు గందరగోళాల మధ్య, చప్పట్లు, కేరింతల మధ్య విజేతలు అయ్యారు.

అలాగే పురుషులలో కూడా.

మొదటి పదివారు నుంచి ఇరవైయ్యో పదివారు వరకు ఎనౌన్స్ చేయడం జరిగింది. ఆ పదిమందీ నుంచోవడం మిగిలిన మూడువందల యాభైమంది చప్పట్లు, ఈలలు, పాటలు, దరువులు, కేకలు, గంతులమధ్య ఎనౌన్స్‌మెంట్స్!

ఆనంద్ నవ్వుతూ నుంచున్నాడు.

మిత్రులు ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టుకుని మిత్రుని తెలివితేటలు చూసుకుని ఆనందిస్తున్నారు.

''ఈ లెక్కన ఆనంద్‌కు జంటకు ఇరవైవేల చొప్పున రెండువందల జంటలకు వచ్చేది నలభై లక్షలా! ఏమి ఐడియా వేశావురా బ్రదర్- డిన్నర్ అనీ, క్లాస్ డిన్నరనీ, డాన్సు అనీ, పాటలనీ, లైవ్ షో అనీ... లైవ్ షోకి బ్యాంకాక్ నుండి తీసుకువచ్చాడు ఒక జంటని. వాళ్ళు శృంగారాన్ని అందరి ముందు అద్భుతంగా చేస్తారట! నలభై లక్షలుండాలే కాని ఎన్ని ప్రాజెక్టులైనా చెయ్యవచ్చు. ఇంటలిజెంట్ ఆనంద్...'' ఇలా మిత్రులు లెక్కలు వేసుకుంటున్నారు.

'లైవ్ షో' జంట రెడీగా వున్నారు.

శర్మ అన్నాడు ''జాకీ బయట వున్నాడు. ఎవరైతే లైవ్ షో ఇంటరెస్టు లేదో- వారు హాయిగా ఇంటికి వెళ్ళవచ్చును. మీ కారు నెంబరు తెలియచేస్తే కారు వచ్చే ఏర్పాటు జాకీ చేస్తాడు...'' అని.

జాకీ పోయి పోర్టికోలో నిలబడ్డాడు. వెళ్ళే జంటకు వీడ్కోలు చెప్పడానికి. వారి కారు వైర్‌లెస్ ఫోన్ ద్వారా తెప్పించడానికి.

కానీ పాపం! జాకీ నిరుత్సాహపడ్డాడు.

కారణం! ఏ ఒక్క జంటా బయటకు రాలేదు.

'లైవ్ షో'కి రంగం సిద్ధం చేయబడింది. రెండు వందల జంటలు 'లైవ్ షో' చూట్టానికి సిద్ధపడ్డారు.

* * *

ఘూర్కా చుట్టూ పేద జనం చేరారు. ఘూర్కా వారిని అరుస్తున్నాడు. వాళ్ళు అతనిని బ్రతిమిలాడుతున్నారు.

ఘూర్కా వాళ్ళను పురుగును చూచినట్లు చూస్తున్నాడు. ఇంతలో ఘూర్కా ముఖం వికసించింది. దానికి కారణం తాను పంపిన మనిషి మరికొందరితో వస్తున్నాడు.

ఆ వ్యక్తి వెనకే ఆ బృందం ఘూర్కా దగ్గరకు వచ్చారు. వాళ్ళతో రహస్యంగా మాట్లాడాడు ఘూర్కా. కొంతసేపు తర్జన భర్జనలయ్యాయి. చివరికి వో.కే. ఐంది.

నల్గురు వ్యక్తులు పోయి ఒక బండిని తీసుకు వచ్చారు.




దాంట్లోకి లోపల నాల్గు వందలమంది తిని, తిని, తినగా తినగా, మిగిలిన, మిగిలిన అన్ని రకాలూ కాగితాలలో చచ్చిన శవాల్లా పడివున్న ఆకుల్ని, అందులో వున్న పదార్థాల్నీ ఆ బండిమీద వేసుకొని తీసుకుపోయారు. అవి వారు తాము కొన్న రేటుకు లాభం వేసుకొని అతి పేద ప్రజలకు అతి ఖరీదైన ఆహారాన్ని అతి తక్కువ రేటుకు అందజేసే వారి నాయకులు వారు. ఘూర్కాను బ్రతిమిలాడుతున్న పేద జనం తమ నాయకులవెంట నడిచారు.

ఘూర్కా చాలా ఆనందంగా ఉన్నాడు. తమ ఈ రోజు నక్కతోకనే కాక నక్కనే తొక్కాననుకొన్నాడు. అతనికి ఈ రోజు ఆరు నెలల జీతమంత డబ్బు వచ్చింది. తృప్తిగా ఉన్నాడు.

అన్నిరకాల వారూ సర్వర్లు, వండేవారు, వడ్డించేవారు, ఇంకా ఇతర రకాల పనులు చేసేవారు అందరూ ఇళ్ళకు బయలుదేరారు. 'లైవ్ షో' దగ్గర వారెవరూ ఉండగూడదట.

అప్పుడు జరిగిందో వింత. చక్కెర పొంగలి చేసే టప్పుడు గోడమీద నుంచి వంటలో పడిన బల్లిని చూసి కుక్ మాస్టర్ గబుక్కున ఆ గుండిగ తీసి పక్కనపెట్టి మర్లా చక్కెర నేతిపొంగలిని అద్భుతంగా చేశాడు.

ఆ గుండిగ అట్లాగే వుంది. ఎవ్వరూ కామక్కోలేదు.




ఎవ్వరికీ అమ్మలేదు. అందులో వచ్చిన బల్లి అట్లాగే వుంది. దాన్ని అలాగే ఉంచితే రేపు అయ్యగారు తిడ్తారని - గుట్టు చప్పుడుకాకుండా కుక్ మాస్టర్ తనొక్కడే గోడదాకా గుండిగ లాక్కొచ్చి గోడమీదనుండి రోడ్ మీదకు కుమ్మరించాడు.

అది చక్కగా రోడ్డు ప్రక్కన కాలవ ప్రక్కన, చెత్తకుండీ ప్రక్కన పడింది. దానికై కుక్కలు పరిగెత్తుకొచ్చాయి. కుక్కలతోపాటు ఆ ఇద్దరూ వచ్చారు. పందులు ఎందుకో రాలేదు. వాళ్ళు అదే గూడెంలో 'పావులా అన్నం' రహస్యం తెలుసు కోవడానికి వచ్చిన రహస్యాధికారులు. రహస్యం తెలిసింది తాము తెచ్చిన గుడ్డలో కుక్కలు తినగా ఉన్నదాన్ని కట్టుకొని గూడెంకేసి నడిచారు.


* * *

రెండు వందల మంది భర్తలు, రెండు వందల మంది భార్యలు — తదేకంగా ఆ 'లైవ్ షో' చూస్తున్నారు. అతనూ ఆమె అద్భుతంగా, నగ్నంగా అనేక భంగిమల్లో శృంగారం చేస్తున్నారు. అది శృంగారంలా లేదు. అద్భుతమైన ఆర్టులాగున్నది. వారు ఇచ్చే భంగిమ మనకు సాధ్యమా అన్నట్లున్నది. ఆమె అతని చేతుల్లో ఎన్నెన్ని వంకర్లు తిరిగి పోతున్నదో... ఎన్నెన్ని లాస్యాలు చేస్తున్నదో... వోహ్! చెప్ప వలవికాదు... చూడవలసినదే 'లైవ్ షో' అనగానే కిటికీ రంధ్రాల్లోంచి చూశే శృంగారం కాదు. అది అద్భుతమైనకళ. అలా చూసేవారికి ఉద్రేకం లేదు. ఉన్నది ఉత్సుకత మాత్రమే. ఎలా సాధ్యం అలా! మనం "పడకటింట్లో కూడా పాఠాలు నేర్చుకోవలసిందేనా?" అనేట్లుగా ఉన్నది ఆ శృంగార తరంగణి!

"ఆనంద్ ఎంత గొప్పవాడివయ్యా నువ్వు. ఎవ్వరికీ అందుబాటులోలేని ఈ 'లైవ్ షో' మాకు చూపావు. ఎంత గొప్పగా ఉన్నది. స్త్రీలూ పురుషులూ చూసి ఎంతెంతో నేర్చుకోవలసినది ఎంతో ఉంది. ఆరోగ్యవంతమైన యవ్వనంతో వాళ్ళు చేసే ఆ అద్భుత ప్రక్రియలు ఎంత అమోఘంగా ఉన్నాయి. థాంక్స్ — ఆనంద్. థాంక్సు..." ఇలా అందరూ అనుకొన్నారు మదిలో.

'లైవ్ షో' కూడా చివరికి వచ్చేసింది. వొక్కో జంట బయటకు వచ్చారు. ఎవరి కారు వారికి సిద్ధంగా వస్తున్నది. అందరూ ఇళ్ళకు వొకరి తర్వాత వొకరు వెళ్ళారు.

ఆనందరావు ఆనందానికి అంతులేదు. తాను అనుకొన్న దొకటైతే — అయినదొకటి. అద్భుతమైన రెస్పాన్స్! వోస్!



గంతులువేశాడు.

స్నేహితుల చేత గంతులు వేయించాడు.

అప్పుడు ఆడిటర్ శర్మ చెప్పాడు.

నీ డిన్నర్ వాల్యూ డెబ్బయి వేలయితే

నీ ప్రాజెక్టు వాల్యూ నలభై లక్షలు—

ఇది పబ్లిక్ మనీ ఐతే—

గవర్నమెంటునుంచి మూడు రెట్లు.

బ్యాంకుల నుండి...

ఇంకా... ఇంకా...

వోప్! ఆనందరావు యూ ఆర్ జీనియస్! నువ్వు క్రోరియరివి...

"నీ నివాసం ఇక్కడకాదు... ఇక ఢిల్లీలో..."

ఆ ఆనందపు నిషాలో అందరికీ గుడ్‌నైట్ చెప్పి, తాను తన ఎ.సి. బెడ్‌రూంలోకి పోయి నిద్రాదేవి వాడిలోకి చేరాడు ఆనంద్ బాగా అలసిపోలసి.

* * *

ఘూర్కా తలుపు వేశాడు. తనూ తన చెక్కు హౌస్‌లోకి పోయి డబ్బు లెక్కవేసుకొంటున్నాడు.

రెండు వందల మంది దంపతులు తమ ఆనాటి అనుభవాలు చెప్పుకొంటున్నారు. వెధవ ఇరవై వేలు — మూడేళ్ళకు నలభై వేలు అవుతాయి! 'చక్కటి రాయితీలు — ఆనందమైన బహుమతులు — అందరూ వెంటనే డబ్బు కట్టాలనే నిర్ణయించుకున్నారు.

అందరూ కలసి ఒకడ్ని "కోటీశ్వరుడ్ని" చేయడమంటే ఇలాగేనని వారెవరికీ తెలియలేదు.

కుక్కలు తినగా ఉన్నదాన్ని, బల్లి చచ్చిన చిక్కటి పొంగలిని దుర్గంధమైన గుడ్డలలో మూటగట్టి గూడెం చేరిన ఇద్దరి మట్టూ గూడెం అంతా మూగింది. చిన్న, చితక, ముసలీ, ముతకా!

అందరికీ అన్నాన్ని పంచారు.

ఐదు పైసలకీ ఇచ్చారు, పది పైసలకీ ఇచ్చారు — పావులాకీ ఇచ్చారు — ఒక్క పైసా ఇచ్చినా ఇచ్చారు ! ఏం ఇవ్వకపోయినా మిగిలింది పంచారు.

అందరూ తిన్నారు. నీళ్ళు త్రాగారు. పడుకొన్నారు. అయితే ఎవ్వరికీ నిద్రలేదు.

కొందరికి వాంతులు —

కొందరికి కడుపునొప్పులు

కొందరికి విరేచనాలు!!

కొందరికి నోట నురగ !!!

ఇలా... ఇలా — బాధలతో తెల్లారింది — విషాహారం వలన మరణించిన వారు గూడెంలో ఎనిమిదిమంది. ఇద్దరు పిల్లలు, ముగ్గురు ఆడవారు, ముగ్గురు ముసలివారు!

ఈ న్యూస్ ఏ... న్యూస్‌కూ అందలేదు — ఏ విలేకరికీ తెలియలేదు. పాపం! ఎనిమిది మంది ఎందుకు చచ్చారో గూడెంవారికే తెలియలేదు. తెలిసిందల్లా వారిని పూడ్చెయ్యటం! పూడ్చేశారు. పేపర్లోమటుకు "ఆనందరావు ప్రాజెక్టులు" అని బాక్సు ఐటమ్ పడింది మర్నాటి అన్ని పత్రికల్లో.

* * *



# అమర్ ఖయ్యామ్

నే నొక కుమ్మరింటి కడ నిల్చి తటాలున తల్పు తీయగా
బానలు కుండ లేకమయి పల్కిన విట్లొకమూల నుండి; "ఏం
దే నగుపించినారె మము తీరిచిదిద్దిన కుంభకారు!" "లే
మైనది చూచినావె మము అమ్మినవారలు కొన్నవారలున్!!"

అధరము చేర్చి శీధురసమాను రసజ్ఞుని తోడ నిట్లనెన్
మధుకలశంబు; "పూర్వ మొక మానిసినే సుమి నేను గూడ నీ
విధమున వైభవం బనుభవించితి; తీయని తేనె లానితిన్;
పృథివిని నా స్వరూపము ధరింతువు నీవును కొన్ని నాళ్ళకున్."

ప్రార్థన వేళలన్ ప్రతిమ పల్కెను భక్తునితో-"ఇవన్నియున్
వ్యర్థము! తొల్త నేను నొక బండనె; సమ్మెటపోటు లోర్చితిన్;
సార్థకమయ్యె నా బ్రతుకు; స్వామిగ మారితి; నీవు కూడ అ
న్యార్థము కష్టనష్టముల నందిన పూజ్యత గల్గు నావలెన్."

అమ్మెయి కత్తికోతల సహస్రముఖమ్ముల "రాచిరాచి రం
పమ్మున బెట్టి" లోకు లిడు బాధల నోర్చిన దువ్వెనల్ సుగం
ధమ్ముల జిమ్ము ముగ్ధవనితా జనతా సువినీల కేశబం
ధముల నెక్కి కుల్కును గదా! శ్రమ నందక సౌఖ్య మబ్బునా?

బాణములో కృపాణములో బాకులో ఘోరవిషాగ్నికీలలో
ప్రాణవినాశకమ్ములగు నాయుధముల్ సమకూర్చి రెన్నియో
ప్రాణము తీయనేర్చిన ధురంధరు లందరు; లేదు బొందిలో
ప్రాణము పోయనేర్చిన కృపాపరు డొక్కడు నింతమందిలో!!

డాక్టర్ కరుణశ్రీ "అమర్ ఖయామ్" పద్యకావ్యం నుంచి

ఆనందరావు ఇప్పుడు ఢిల్లీలో వున్నాడు. అతను గొప్ప పారిశ్రామికవేత్త. అనేక కంపెనీలకు అధినేత. గొప్ప బిజినెస్ మాగ్నెట్. అతని చుట్టూ ఇప్పుడు ఇంకా ఇంకా జనం చేరుతూనే వున్నారు.

అతని పక్సెస్‌కు కారణం అతని డిన్నర్? మూడు సంవత్సరాల తర్వాత రెట్టింపయి రానున్న డబ్బు ప్రభావమా? అతన్ని నమ్మి ఇచ్చిన రెండు వందల జంటలా?

లేక అతని గొప్ప ప్రాజెక్టులకు 'నరబలి'గా ఎనిమిది మంది దారుణ మరణమా?

ఏమో! ఏమో! ఏమో!